క్లుప్తంగా

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు సెంట్రల్: ప్రస్తుత ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి సంక్షేమ సారథి జగనన్నను మళ్లీ సీఎంగా, బాలినేని శ్రీనివాసరెడ్డిని ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఎంపీగా గెలిపించుకోవాలని వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని 48వ డివిజన్‌లో గురువారం వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేసి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పేద, బడుగు, బలహీనవర్గాలకు అందిన సంక్షేమ పథకాలు, పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ఓట్లు అభ్యర్థించాలని కోరారు. పథకాలన్నీ కొనసాగాలంటే మళ్లీ పేద ప్రజలు ఆనందంగా ఉండాలంటే సీఎంగా వైఎస్ జగనన్న ఉంటేనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జిలు శేషిరెడ్డి, కో ఆర్డినేటర్ నరేంద్రరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వీరభద్రరావు (వీరు), ఉన్నం జనార్దన్, మాధవ, హనుమా, నాగరాజు, బాదులు, వెంకటేష్, రాము, మధు, నాగేశ్వరరావు, సుధాకర్, రాఘవయ్య, జాణా శ్రీను, గురువారెడ్డి, స్టీఫెన్, జానీ, చిరంజీవి, కొప్పోలు వెంకటేశ్వర్లు, జ్యోతి, మాధవి, మల్లేశ్వరి, వాకా బ్రహ్మారెడ్డి, రామకృష్ణారెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ కోర్సుకు దరఖాస్తుల స్వీకరణ

చీమకుర్తి: దేశంలోనే ప్రసిద్ధి చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ డిప్లొమా కోర్సులో చేరేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ బీ ఉదయకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు జూన్ 1వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 93999 36872, 98661 69908 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పేద యువతికి ఆర్థికసాయం

ఒంగోలు అర్బన్: పుట్టుకతోనే మూగ, చెవుడుతో ఉన్న పేద యువతి దుర్గాంజలి వివాహ ఖర్చులకు సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రూ.20 వేలు ఆర్థికసాయం అందజేశారు. వారి పెద్దల సమక్షంలో వివాహం చేస్తుండటంతో ప్రవాస భారతీయుడు చంద్ర కొలపునేని సహకారంతో ట్రస్టు సెక్రటరీ సర్దార్‌బాషా ఆర్థికసాయాన్ని ఆమె సోదరుడు రాజశేఖర్‌కు చెక్కు రూపంలో అందజేశారు.

వైఎస్సార్ సీపీకే మద్దతు

- టీడీపీ నుంచి భారీగా వైఎస్సార్ సీపీలోకి చేరికలు
- ఒంగోలు 7, 8, 13, 31 డివిజన్లు, కొత్తపట్నం మండలం చెంచుపాపాయపాలెం నుంచి చేరిన నాయకులు
- వైఎస్సార్ సీపీ కండువాలు వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, యువనేత ప్రణీత్‌రెడ్డి



ఒంగోలు 7, 8 డివిజన్ల నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతున్న టీడీపీ నాయకులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు: టీడీపీ కూటమికి వరుసగా భారీ షాక్‌లు తగులుతున్నాయి. కూటమిలోని టీడీపీ, జనసేన పార్టీల నుంచి వైఎస్సార్ సీపీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఒంగోలు నగరంలోని 7, 8, 13 డివిజన్ల నుంచి దారా జంక్షన్‌రావు ఆధ్వర్యంలో భారీగా వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ 13వ డివిజన్ నాయకులు కట్టా సుధ, కనమల వెంకటకృష్ణ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు గురువారం ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసానికి చేరుకుని ఆయన చేతుల మీదుగా వైఎస్సార్ సీపీ కండువాలు కప్పుకున్నారు. వారిలో టీడీపీ ముఖ్య నాయకులు చవల వెంకటేశ్వర్లు, పంది ఎలీషా, అంగలకుర్తి సుబ్బారావు, చంద్రశేఖర్, దాసరి రత్నం, శీలం సుబ్బారావు తదితర కుటుంబాలు ఉన్నాయి. వారిని బాలినేని సాదరంగా ఆహ్వానించారు. మనందరి ఉమ్మడి లక్ష్యం వైఎస్సార్ సీపీ గెలుపు అని, రాబోయే పది రోజుల్లో ప్రతి ఒక్క ఓటరును కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటేసేలా చైతన్యం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ 13వ డివిజన్ నాయకులు పిల్లి ప్రభాకరరావు, పంది హెన్రీ (బబ్లు), సందీప్ సీమోన్, పృథ్వీ, యరజర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

7, 8 డివిజన్ల నుంచి 100కుపైగా కుటుంబాలు చేరిక...

ఒంగోలు 7, 8 డివిజన్ల నుంచి 100కుపైగా టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. దారా జంక్షన్‌రావు ఆధ్వర్యంలో బాలినేని నివాసానికి చేరుకున్న వీరంతా ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కార్పొరేషన్ ఎన్నికల్లో తామంతా టీడీపీని గెలిపించుకున్నామని, కానీ, నేడు పరిశీలిస్తే పేదవాళ్ల సంక్షేమ పథకాలకు అడుగడుగునా టీడీపీ అడ్డుపడటం తట్టుకోలేక తాము పార్టీ మారామని అన్నారు. నిజంగానే ఈ ఎన్నికలు పెత్తందార్లకు, పేదలకు మధ్య జరుగుతున్న యుద్ధమేనని, ఈ క్రమంలోనే పేదలమైన తాము పేదలవైపే ఉండేందుకు వైఎస్సార్ సీపీలోకి చేరామని అన్నారు. బాలినేని, చెవిరెడ్డిని గెలిపించుకుంటామని తెలిపారు.

కొత్తపట్నం మండలం చెంచుపాపాయపాలెం నుంచి 20 కుటుంబాలు...

కొత్తపట్నం మండలం ఈతముక్కల పంచాయతీ చెంచుపాపాయపాలేనికి చెందిన 20 కుటుంబాలు గురువారం బాలినేని నివాసానికి చేరుకుని ఆయన చేతులమీదుగా పార్టీ కండువాలు కప్పుకున్నాయి. వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో ఎ.ప్రసాద్, బుచ్చింగారి విజయబాబు, కూనింగారి ప్రసాద్, యానాది, కె.చినరాయుడు, బి.శ్రీను, కె.వెంకటేశ్వర్లు, ఎ.శ్రీను, కె.బాబులు, కె.వెంకటేశ్వర్లు, కె.జాను, కె.జాను, బి.కనకయ్య, పి.తిరుపతి, గిరి, బి.రాంబాబు, కె.రామయ్య, అక్కంగారి జీవన్, కొండూరి తిరుపతి తదితరుల కుటుంబాలు ఉన్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాల్లో సమూల మార్పులు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీద అభిమానంతో తామంతా వైఎస్సార్ సీపీలో చేరుతున్నామన్నారు. మనకు ఏం జరిగిందనే కన్నా మన సామాజిక వర్గానికి ఎంత మంచి జరిగిందనేదే ప్రధానంగా భావించి వైఎస్సార్ సీపీలో చేరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, మాజీ ఎంపీపీలు వాయల మోహన్‌రావు, బలగాని శ్రీనివాసరావు, వీరారెడ్డి, కాంతారావు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు 31వ డివిజన్‌లో 30 కుటుంబాలు చేరిక...

ఒంగోలు అర్బన్: స్థానిక 31వ డివిజన్‌లో కార్పొరేటర్ తన్నీరు నాగజ్యోతి, నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 30 కుటుంబాలు టీడీపీ, జనసేన పార్టీలను వీడి గురువారం వైఎస్సార్ సీపీలో చేరాయి. స్థానిక మోడల్ టౌన్‌లోని అతిథి గృహంలో వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి వారందరికీ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఎన్నికల సమయం కావడంతో బాలినేని శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కృషి చేయాలని ప్రణీత్‌రెడ్డి కోరారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి ఓట్లు వేసేలా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు విశు, తదితరులు పాల్గొన్నారు.



ఒంగోలు 31వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారితో బాలినేని ప్రణీత్‌రెడ్డి, తన్నీరు నాగేశ్వరరావు



ఒంగోలు 13వ డివిజన్ నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతున్న టీడీపీ నాయకులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



కొత్తపట్నం మండలం చెంచుపాపాయపాలెం నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతున్న టీడీపీ నాయకులు

సంతనూతలపాడు నియోజకవర్గంలో..

టీడీపీకి భారీ షాక్



చదలవాడలో పార్టీలో చేరుతున్న వారికి కండువాలు వేస్తున్న మేరుగు నాగార్జున

- మూడు మండలాల్లో వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులు
- పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన మంత్రి మేరుగు నాగార్జున

మద్దిపాడు: సంతనూతలపాడు నియోజకవర్గంలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ నుంచి వైఎస్సార్ సీపీలోకి ప్రతిరోజూ వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా గురువారం మద్దిపాడు, నాగులుప్పలపాడు, చీమకుర్తి మండలాల్లోని పలు గ్రామాల టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.

దొడ్డవరంలో వైఎస్సార్ సీపీలోకి 20 కుటుంబాలు...

మద్దిపాడు మండలంలోని దొడ్డవరం గ్రామంలో 20 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి మంత్రి మేరుగు నాగార్జున వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ గ్రామ నాయకులు, ఎంపీటీసీ మేరుగు పద్మ, మహేష్, వడ్డెంపూడి సుబ్బారావు, ప్రణతుల వెంకట సుబ్బారావు, రావులపల్లి రామంజనేయులు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు కుంచాల శ్రీను, వల్లెపు ఆదెయ్య, వల్లెపు రమణయ్య, నాగయ్య, వల్లెపు వెంకటేశ్వరరావు, వల్లెపు శ్రీను, కత్తి నరేష్, కాకి అంకమ్మరావు, తుమ్మశెట్టి శివ, తుమ్మశెట్టి గోవిందు, తదితరులు వైఎస్సార్ సీపీలో చేరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన నచ్చి వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చదలవాడలో 10 కుటుంబాలు...

నాగులుప్పలపాడు: మండలంలోని చదలవాడ గ్రామంలో గురువారం 10 కుటుంబాలు టీడీపీ వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి మంత్రి మేరుగు నాగార్జున పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్ల పరిపాలనపై ప్రజల్లో ఎంతో నమ్మకం ఏర్పడిందని తెలిపారు. అందులో భాగంగానే టీడీపీ నుంచి భారీగా వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని చెప్పారు. వైఎస్సార్ సీపీలో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు. అందరినీ కలుపుకుని పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పోలినేని కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ దాసరి వరప్రసాద్, కోడె సుబ్బారావు, తోకల శ్రీను, పాల్గొన్నారు.

నేకునంబాద్లో...

చీమకుర్తి రూరల్ (చీమకుర్తి): మండలంలోని నేకునంబాద్ గ్రామంలో 2 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరగా, వారికి మంత్రి మేరుగు నాగార్జున పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్నాటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



దొడ్డవరంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున



నేకునంబాద్ గ్రామంలో...

మంచి చేసే ప్రభుత్వానికి అండగా ఉండండి



47వ డివిజన్ ఎన్‌జీఓ కాలనీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బాలినేని శ్రీకావ్య

- ఒంగోలు 47వ డివిజన్‌లో బాలినేని కోడలు శ్రీకావ్య ఎన్నికల ప్రచారం

ఒంగోలు సెంట్రల్: పేదలందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే, మా మామయ్య బాలినేని శ్రీనివాసరెడ్డి ఎంతో మేలు చేశారని.. ఈ ఎన్నికల్లో వారికి ఓటేసి అండగా నిలవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కోడలు బాలినేని శ్రీకావ్య కోరారు. ఒంగోలు 47వ డివిజన్‌లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధిని చూసి, ప్రతి ఇంటికి జరిగిన మేలును చూసి ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తన మామయ్య బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసం వద్దకు వచ్చి సాయం అడిగిన వారికి లేదనకుండా సాయం చేశారని, అంత మంచి మనసున్న నాయకుడు బాలినేని అని కొనియాడారు. ఆయన గెలుపుతో నిరుపేదలకు మరింత న్యాయం జరుగుతుందని చెప్పారు. ఇంటి వద్దకే పింఛన్లు, రేషన్, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి వంటి అనేక పథకాలు అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌కు రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు. ఒంగోలులో ఇళ్లులేని నిరుపేదలకు నివాస స్థలాలు సాధించేందుకు బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన కృషిని వివరించారు. ఎన్నికల అనంతరం 9 నెలల్లో ఇళ్లు సైతం నిర్మించేందుకు కృషి చేస్తారని చెప్పారు. ఎలాంటి సమస్య వచ్చినా బాలినేని కుటుంబం అండగా ఉంటుందని శ్రీకావ్య భరోసా ఇచ్చారు. ముందుగా వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు చావల శ్రీనివాసులు, ఇన్‌చార్జి చిట్టెంరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఇప్పాల శివారెడ్డి ఆధ్వర్యంలో బూత్ కన్వీనర్లు సి.సుబ్రహ్మణ్యం, పసుపులేని ఏడుకొండలు, కాంతమ్మ, ముఖ్య నాయకులు పిల్లగుజ్జు వేణుమాధవ్ (బుజ్జి), అల్లూరయ్య, నరసింహారావు, సాదా నరసింహారావు, కొప్పోలు వెంకటేశ్వర్లు, దిలీప్‌కుమార్, వాకా సుబ్బారెడ్డి, కావేరి ఆనందరావు, లక్ష్మి, పద్మ, మనోజ్‌కుమార్, సీహెచ్ బాలమాలకొండయ్య, హరికృష్ణారెడ్డి, ఎం.సునీల్ తదితరులు పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో బాలినేని శ్రీకావ్యకు ఘనంగా స్వాగతం పలికారు. 47వ డివిజన్‌లోని సాయిబాబా చిన్న మందిరం వద్ద శ్రీకావ్య ప్రత్యేక పూజలు చేశారు. మూడు, నాలుగు అంతస్తులు సైతం ఎక్కి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలు అందిస్తూ ఎంతో ఉత్సాహంగా ఆమె ప్రచారం చేసి ప్రజలను ఆకట్టుకున్నారు.

పార్టీ కార్యాలయం ప్రారంభం...

47వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని బాలినేని శ్రీకావ్య గురువారం ప్రారంభించారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి ప్రభుత్వం చేసిన మంచిని, పేదలను ఆదుకున్న విధానాన్ని బలంగా ప్రజలకు వివరించి మంచి మెజార్టీ సాధించే దిశగా కృషి చేయాలని కోరారు.



47వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బాలినేని శ్రీకావ్య

ఫ్యాన్‌కు ఓటేస్తేనే మరింత మేలు



14వ డివిజన్‌లో బాలినేని శచీదేవికి హారతిస్తున్న మహిళలు



14వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బాలినేని సోదరి రమణమ్మ

- ఒంగోలు 14వ డివిజన్‌లో బాలినేని సతీమణి శచీదేవి, సోదరి రమణమ్మ ఎన్నికల ప్రచారం
- అడుగడుగునా స్థానికుల ఘన స్వాగతం

ఒంగోలు సిటీ: పేద వర్గాలకు మరింత లబ్ధి చేకూరాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటుయాలని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి, సోదరి సుంకర రమణమ్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒంగోలు నగరంలోని 14వ డివిజన్ పరిధిలో చావలివారివీధి, రాఘవాచారివీధి, రాజధాని రోడ్డు, గోష్ రోడ్డు, వెటర్నరీ రోడ్డు, ఉంగరాలవీధి, చివుకులవారివీధి, కామశాస్త్రివారివీధిలో గురువారం మహిళలతో మమేకం-స్త్రీశక్తితో శచీదేవి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బాలినేని శచీదేవి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. 14వ డివిజన్‌లో రూ.75 లక్షలతో కొత్తవాటర్ పైపులైన్‌ను ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే రూ.35 లక్షలతో నాటు బాబూరావు పార్కును అభివృద్ధి చేశారన్నారు. రూ.55 లక్షలతో డ్రైనేజీలు, రూ.35 లక్షలతో సిమెంట్ రోడ్లు నిర్మించినట్లు వివరించారు. డివిజన్‌లో మొత్తం 234 మందికి ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఒంగోలు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ద్వారానే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటరు మహ్మద్ ఇమ్రాన్‌ఖాన్, వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు చావలి శివప్రసాద్, కన్వీనర్లు యు.శ్రీనివాసరావు, టి.వెంకటేష్, జి.ఫణికుమార్, ఈదర వాసు, పి.మదన్, కిరణ్, ఎస్‌కే షరీఫ్, అహ్మద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

38వ డివిజన్‌లో శచీదేవికి ఘన స్వాగతం

ఒంగోలు: స్థానిక 38వ డివిజన్‌లోని సమతానగర్‌లో గురువారం స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెకు స్థానిక ప్రజానీకం ఘనంగా స్వాగతం పలికారు. మహిళలతో మమేకం- స్త్రీశక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించగా, స్థానిక మహిళలు బొట్టు పెట్టి హారతులిచ్చి ఆప్యాయంగా ఆహ్వానించారు. శచీదేవి మాట్లాడుతూ ఐదేళ్లుగా అండగా నిలిచిన జగన్, బాలినేని లాంటి నాయకులను మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత ఒంగోలు ప్రజానీకంపై ఉందన్నారు. కార్యక్రమంలో ఒంగోలు నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యుడు వర్దు శేషయ్య, ఆగ్రోస్ కార్పొరేషన్ డైరెక్టర్ పురిణి ప్రభావతి, మహిళా విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భూమిరెడ్డి రవణమ్మ, వైఎస్సార్ సీపీ స్థానిక నాయకులు కలిశెట్టి నరసింహస్వామి, వెన్నపూస వెంకటేశ్వరరెడ్డి, రాయని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న హామీలకు తిరుగుండదు

- ఒంగోలులోని పలు డివిజన్లలో వైఎస్సార్ సీపీ శ్రేణుల ఎన్నికల ప్రచారం

ఒంగోలు సెంట్రల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చారంటే ఎంత కష్టమొచ్చినా నెరవేర్చి తీరుతారని, అలాంటి నాయకుడిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని వైఎస్సార్ సీపీ శ్రేణులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరంలోని పలు డివిజన్లలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించుకుందామని కోరారు.

48వ డివిజన్‌లో...

ఒంగోలు 48వ డివిజన్ పరిధిలోని దిబ్బలరోడ్డు, ఆచార్యుల వీధి, అయ్యన్న వీధి, తదితర ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి శేషిరెడ్డి, కో ఆర్డినేటర్ నరేంద్రరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వీరభద్రరావు (వీరు), ఉన్నం జనార్దన్, మాధవ, హనుమా, నాగరాజు, బాదులు, వెంకటేష్, రాము, మధు, నాగేశ్వరరావు, సుధాకర్, రాఘవయ్య, జాణా శ్రీను, గురువారెడ్డి, స్టీఫెన్, జానీ, చిరంజీవి, కొప్పోలు వెంకటేశ్వర్లు, జ్యోతి, మాధవి, మల్లేశ్వరి, వాకా బ్రహ్మారెడ్డి, రామకృష్ణారెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పర్యటించారు. కోవిడ్ సమయంలో సైతం డీబీటీ ద్వారా సంక్షేమ పథకాల నగదును బ్యాంక్ ఖాతాల్లో జమచేసి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుందని గుర్తుచేశారు. స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేశారని వివరించారు. ఆయనను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకోవడంతో పాటు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించుకునేందుకు ప్రతిఒక్కరూ వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు.



48వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



49వ డివిజన్‌లో...

49వ డివిజన్‌లో...

ఒంగోలులోని 49వ డివిజన్ పరిధిలో గురువారం వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి తాళ్లపాలెం శ్రీనివాసరావు, కార్పొరేటర్ అంగిరేకుల గురవయ్య, డివిజన్ అధ్యక్షుడు గాలం సుబ్బారావు, నాయకులు కసిబిసి నాగేశ్వరరావు, సూరసారి నర్సారెడ్డి, బత్తుల కాశయ్య, దాకా రాఘవరెడ్డి, మల్లికార్జున్, జయరాం, షేక్ గౌస్ నాయబ్‌రసూల్, అంగిరేకుల నాగేశ్వరరావు, కుర్ర గురు సత్యం, మళ్లిబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొని ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు.

రాములవారికి ఘనంగా గ్రామోత్సవం

ఒంగోలు సెంట్రల్: స్థానిక 50వ డివిజన్ నెహ్రూకాలనీలో ఉన్న రామాలయంలో రాములవారికి గురువారం ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీరామనవమి తర్వాత 16 రోజుల పండుగ నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని భారీగా అన్నదానం చేశారు. వైఎస్సార్ సీపీ కార్పొరేటర్ అంబటి ప్రసాదరావు, డివిజన్ అధ్యక్షుడు జె.సురేష్, జెల్లుపల్లి సుబ్బులు, చంద్రారెడ్డి, చక్రవర్తి, శ్రీదేవి, నాగమణి, శివారెడ్డి, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.